# దొంగ మొక్కుల కాంగ్రెస్‌ను నమ్మవద్దు

- సీఎం కేసీఆర్‌పై ప్రజలకు నమ్మకం
- రాష్ట్రంలో, రామగుండంలో ఎగిరేది గులాబీ జెండానే..
- కారు గుర్తుకు ఓటేసి దీవించండి
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్


గోదావరిఖని : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 16: సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని ప్రజలందరూ, తెలంగాణకు సీఎం కేసీఆర్ శ్రీరామ రక్షగా భావిస్తున్నారని రామగుండం బీఆ ర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నా రు. జనగామ 9వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద యాత్రలో ఆయన పాల్గొన్నారు. స్థానిక మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటా తిరుగుతూ కేసీ ఆర్ సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికలు రాగానే దొంగ మొక్కులతో లేనిపోని వాగ్దానాలు చేస్తున్న కాంగ్రె స్‌ను నమ్మితే మన జీవితాలు బుగ్గిపాలవుతా యన్నారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలం గానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో, రామగుం డంలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో సకల జనుల సంక్షేమ యోగ్యంగా ఉందన్నారు. జనగామ గ్రామస్తులకు ఎల్లవేళలా సహా య సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈనెల 18న రామ గుండంలో మంత్రి కేటీఆర్ నిర్వహించే రోడ్డు షోలో జనగామ ప్రజలు పాల్గొనాలని కోరారు. కార్పొరేటర్లు కవిత సరోజని, జనగామ నర్సయ్య, తోకల రమేశ్, జనగామ చంద్ర య్యా, కలవేన రవీందర్, శంకర్, రాజమొగిలి, కృష్ణమూర్తి, అంజయ్య, రాజబాబు, జనగామ సాయిలు, గుండబోయిన రాజు, సదన్, ముత్యా ల రమేశ్, రాయమల్లు, రవీందర్, శ్రీనివాస్ ఉన్నారు.

**కేశోరాంలో బీఆర్ఎస్ ప్రచారం**

పాలకుర్తి, నవంబర్16: బసంత్‌నగర్ కేశో రాం సిమెంటు కర్మాగారంతో పాటు, వర్కర్స్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. కేశోరాం కర్మాగారం వద్ద కార్మి కులను కలుసుకొని బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటు వేసి, కోరుకంటిచందర్‌ను భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. అనంతరం కర్మాగారం వర్క ర్స్‌కాలనీలో, బసంత్‌నగర్ బజార్‌లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రంస్వామి, బసంత్‌నగర్ సర్పంచ్ కట్టే కోలవేణుగోపాల్‌రావు, కో ఆప్షన్ సభ్యుడు సర్వర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌశిక హరి, తంగెడఅనిల్‌రావు, మద్దికుంటశంకర్, ము త్యం సంతోష్‌గౌడ్, బడుగుమహేందర్, కాదాసు సంపత్, సమ్మయ్య, గంధం ఆంజనే యులు, ముత్యంలక్ష్మన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


పాలకుర్తి : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి

# మంత్రి కొప్పులకు మద్దతుగా ప్రచారం


బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,నవంబర్16: ధర్మపురి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పులు ఈశ్వర్‌కు మద్దతుగా మండలంలోని పత్తిపాకలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీలను కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాల గురించి వారు ప్రజలకు వివరించారు. విపక్ష పార్టీల బూటకపు మాటలు నమ్మవద్దని ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించే బీఆర్ఎస్‌ను మాత్రమే నమ్మి కారుకు ఓటు వేసి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం సుజాత– రవీం దర్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ బండారి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మెన్నేని వెంకటేశ్వర్ రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్, పార్టీ నాయకులు బద్దం తిరుపతి రెడ్డి, ఉప్పు రాజయ్య, కోయెడ రవీందర్,నోముల గంగారెడ్డి,మెన్నేని రాంబాబు, ఏదుల్ల లచ్చయ్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌వై నాయకుల ప్రచారం**

మండల కేంద్రంలో బీఆర్ఎస్‌వై నాయకులు కొప్పుల ఈశ్వర్ తరపున ప్రచారం నిర్వహిం చారు. దుకాణాలకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని వ్యాపారులను కోరారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడానికి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో యూత్ నాయకులు దేవి రాజేందర్,ఎండీ అజాం బాబా,నారా ప్రేమ్ సాగర్,బొల్లి శశిధర్, ఉదయ్ కుమార్,దేవి పృథ్వి రాజ్, సుంచు ప్రశాంత్, బోయిని రాజ్ కుమార్, జేరిపోతుల శ్రీకాంత్, గుమ్మడి శివకృష్ణ,ఉప్పరి సతీశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లతో ఆర్వో సమావేశం

జ్యోతినగర్, నవంబర్16: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ, నగదు, మద్యం పంపిణీ సీజ్‌పై రామగుండం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జే అరుణశ్రీ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందా లతో గురువారం సమావేశమయ్యారు. చెక్ పోస్టుల వద్ద తనిఖీలు చేపట్టాలని, వాహన తనిఖీ ల్లో నగదు, మద్యం రవాణా, ఉచిత పంపిణీలపై దృష్టి పెట్టాలన్నారు. నగదు, మద్యం, బంగారం రూ. 50వేల కంటే ఎక్కువ ఉన్నట్లయితే రూ. 10 లక్షల వరకు రసీదులు చూపించాలని, అంతకు మించి నగదు ఉంటే వాహనాన్ని సీజ్ చేయాల న్నారు. అత్యవసర ఫిర్యాదులు, అనుమానితుల సమాచారానికి ఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు వివరాలు అందించాలన్నారు. టోల్‌ఫ్రీ నంబర్ 1950కి, కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబర్ 180042 56521 తెలియజేయాలని తెలిపారు. ఇక్కడ సహాయ వ్యయ పరిశీలకులు అశోక్‌కుమార్, కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి తిరుపతి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉన్నాయి.

## అయ్యప్ప దేవాలయంలో పూజలు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 16: ఫర్టిలైజర్‌సిటీ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో గురు వారం ఆలయ పూజారి అశోక్‌శర్మ గురుస్వామి స్వామివారికి మూలాధారణ హోమం పూజలు నిర్వహించారు. ఆడెపు లక్ష్మీ, నారాయణ, బయ్యె పు ప్రభంజన్‌రెడ్డి, పొన్నం రాజన్నగౌడ్, ఉప్పరి రమణయ్యస్వామి, పున్నమి శ్యాసుందర్, పల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు

జ్యోతినగర్, నవంబర్ 16: అసెంబ్లీ ఎన్ని కల్లో రామగుండం స్థానానికి పోటీ చేస్తున్న ఉన్న అభ్యర్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అధికారులు 23మంది అభ్య ర్థులకు కేటాయించిన గుర్తులను పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు కారు గుర్తు, కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠా గూర్‌కు చెయ్యి, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి అంబటి నరేశ్ యాదవ్‌కు ఏనుగు, బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణికి గులాబీ, తెలంగాణ లేబర్‌పార్టీ అభ్యర్థి గొర్రె రమేశ్‌కు టెలివిజన్, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి తమ్మెర మన్మోహన్‌కు బ్యాట్, జన శంఖా రావం పార్టీ అభ్యర్థి పారువెల్లి జీవన్‌రావుకు బెండకాయ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి పెరుమాండ్ల వెదభూషణకు ఎయిర్ కండిషనర్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి రాజ్‌కు మార్ పులిపాకకు బ్యాటరీ టార్చ్, న్యూ ఇండి యా పార్టీ అభ్యర్థి వేముల అశోక్‌కు కుండ, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ అభ్యర్థి శీలం శ్రీని వాస్‌కు ఫ్లూట్, అలెన్సీ ఆఫ్ డెమోక్రటిక్ రీఫామ్స్ పార్టీ అభ్యర్థి సామల అరవింద్‌కు చపాతి రోలర్, స్వతంత్ర అభ్యర్థులు కాంపెల్లి రఘుబాబుకు బీరువా, గుడిమల్ల కీర్తికాంత్‌కు ల్యాప్‌టాప్, గజ్జెల్లి వెంకటేశ్వర్లుకు రోడ్డు రోలర్, నీరటి శంకర్‌కు ఆపిల్, నెలకంటి రాముకు పడవ, పెద్దపల్లి సందీప్‌కు స్విచ్ బోర్డు, బోదాసు చంద్రశేఖర్‌కు బెలూన్, మంచికట్ల దయాకర్‌కు పుట్‌బాల్, మహమ్మద్ షకీర్‌బాబాకు బేబి వాకర్స్, లింగాల శంకర్‌కు టైర్స్, సోమారపు సత్యనారాయణకు డైమాండ్ గుర్తును కేటాయించారు.

# కమిషనరేట్‌లో పోలీసుల తనిఖీలు


ఫర్టిలైజర్ సిటీ : బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 16: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు రామ గుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో తని ఖీలు చేపట్టినట్లు సీపీ రెమో రాజేశ్వరి తెలి పారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, లాడ్జీలలో తనిఖీలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా, ప్రజలను ప్రలోభాగాలకు గురిచేసే మద్యం, డబ్బు, వస్తువుల అక్రమ రవాణాకు అవకాశం లేకుండా వాహనాలను తనిఖీ చేస్తు న్నామన్నారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నామని, ఎన్నికల నిబంధన లను ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్ప డిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని సీపీ పేర్కొన్నారు.

**ఎన్టీపీసీలో పోలీసుల తనిఖీలు**

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 16: ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్ పట్టణంలో పలు చోట్ల వాహ నాల తనిఖీ నిర్వహించారు. మేడిపల్లి సెంట ర్, ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌తో పాటు బస్టాండ్ ఏరి యాల్లో బస్సులను తనిఖీ చేశారు. ప్రయాణికుల బ్యాగులను పరిశీలించారు. లాడ్జీల్లో కూడా తనిఖీలు నిర్వహించారు.

పెద్దపల్లి టౌన్ నవంబర్ 16: పెద్దపల్లి రైల్వేస్టేషన్, బస్టాండ్, లాడ్జీల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి సీఐ బర్ల అనిల్ కుమార్ తెలిపారు. ఎన్నికల వేళ ప్రచారంలో పంచడానికి అభ్యర్థులు డబ్బు, మద్యం, ఇతర వస్తువులు అక్రమ రవాణ చేసేందుకు అవకాశా లున్నందున తనిఖీలు చేశామని చెప్పారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియ మాలు అతిక్ర మించిన ఎంతటి వారైన ఉపేక్షించేదిలేదని, చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇక్కడ ఎస్ఐ మమేందర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.


పెద్దపల్లి టౌన్ : తనిఖీ చేస్తున్న పోలీసులు

**మద్యం తలిస్తున్న ఆటో సీజ్**

పెద్దపల్లి కమాన్, నవంబర్ 16 : పెద్దపల్లి మండలం కనగర్తి వద్ద పోలీసులు నిర్వహించి న వాహనాల తనిఖీల్లో మద్యం అక్రమంగా తరలిస్తున్న ఆటోను సీజ్ చేశారు. ఆటోలో మద్యాన్ని పట్టుకుని కాపులపల్లి చెందిన సంద వేని రమేశ్‌ను అరెస్టు చేసి, ఆటోను సీజ్ చేసిన ట్లు ఎక్సైజ్ సీఐ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఎ దాడుల్లో కార్తీక్ రెడ్డి, శరత్‌బాబు, కృష్ణ, సంతోష్ ఉన్నారు.

**ధర్మారంలో..**

ధర్మారం,నవంబర్16: మండల కేంద్రం లో పోలీసు శాఖ అధ్వర్యంలో ఎస్ఐ తను గుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. స్తానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగులను సోదా లు చేశారు. ఆర్టీసీ బస్సులో కూడా తనిఖీలు నిర్వహించారు.

## ఆర్థికసాయం అందజేత

జూలపల్లి, నవంబర్ 16 : మండలంలోని తేలుకుంటలో నిరుపేద కుటుంబానికి చెందిన బోయిన రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు అందజేసి ఉదారతను చాటుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు సొల్లు శ్యామ్, చొప్పరి నర్సింగం, చిగురు రవీందర్ రెడ్డి, చొప్పరి శేఖర్, మడ్డి శ్రీనివాస్, తీగల వీరేశం, నల్లాల స్వామి, తీగల అంజయ్య, గడ్డం శ్రీనివాస్ ఉన్నారు.